


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 16 జూలై 2025

పేజీలు - 10


# గండికోటలో దారుణం!

## మైనర్ విద్యార్థిని దారుణహత్య





ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:

జమ్మలమడుగు మండల పరిధిలోని పర్యాటక కేంద్రమైన గండికోటలో ఓ మైనర్ విద్యార్థిని అతి దారుణంగా హత్య చేసి ముళ్లపొదలో పడేసిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని జమ్మలమడుగు పోలీసులు పరిశీలించారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు తీసుకుంటే పొద్దుటూరు పట్టణంలోని సార్వకట్ట వీధికి చెందిన విద్యార్థి వైష్ణవి పట్టణంలో ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతుంది.

విద్యార్థుల చదువు కోసమే అని వైష్ణవి తండ్రి పెద్ద కొండయ్య గ్రామమైన హనుమను గుత్తి గ్రామం విడిచి పొద్దుటూరులో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. రోజు మాదిరిగానే విద్యార్థిని వైష్ణవి సోమవారం ఉదయం కళాశాలకు వెళుతున్నట్లు ఇంటిలో చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. విద్యార్థి వైష్ణవి కళాశాలకు రాకపోవడంతో ..మిగతా 2పేజీలో

- సంఘటనా స్థలంలో పోలీసులు, డాగ్ స్క్వాడ్, మృతురాలి కుటుంబీకులు ముమ్మర గాలింపులు
- అనుమానితుడు లోకేష్‌ను అదుపులోకి తీసుకొని విచారం చేస్తున్న పోలీసులు
- సంఘటన స్థలంలో లబోదిబోమని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న విద్యార్థిని కుటుంబీకులు
- ఈ దారుణానికే కారకులైన వారిని ఎన్‌క్కౌంటర్ చేయాలని మృతురాలి కుటుంబీకులు ఆగ్రహం
- మైనర్ విద్యార్థిని హత్య చేసి ముళ్లపదలో పడేసిన హంతకులు



కార్పొరేషన్ కహాని

# అదే.. లొల్లి!

## 15వ ఆర్థిక సంఘం పనులకు పోటాపోటీగా శంకుస్థాపనలు

- వైసీపీ ఎత్తుగడలను పసిగట్టిన ఎమ్మెల్యే మాధవీ
- అనూహ్యంగా తెరపైకొచ్చి 127 పనులకు ఒకే శిలాఫలకంతో శంకుస్థాపన
- ఖంగుతిన్న మేయర్ సురేష్‌బాబు, వైసీపీ కార్పొరేటర్లు
- పరువు కాపాడుకునేందుకు నగర రోడ్లపై వైసీపీ నేతల పరుగులు?
- ఒకేరోజు సగం డివిజన్లలో పర్యటన.. అభివృద్ధి పనులకు భూమిపూజ
- తీవ్ర చర్చనీయాంశంగా వైసీపీ - టీడీపీ నేతల తీరు
- నోరుమెదపని కార్పొరేషన్ అధికారులు
- మౌనంగా ఎమ్మెల్యే వెంట కార్యక్రమానికి

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప కార్పొరేషన్‌లో మళ్లీ లొల్లీ ప్రారంభమైంది. మేయర్ సురేష్ బాబు - ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మధ్య ఆధిపత్యపోరు రసవత్తరంగా సాగుతోంది. ఒకరిపై ఒకరు పైచెయ్యి సాధించేందుకు రాజకీయ చదరంగం ఆడుతున్నారు. కుర్చీఫైట్‌తో మొదలై.. మేయర్‌పై విజిలెన్స్ విచారణ వంటివాటితో కార్పొరేషన్ వ్యవహారం రంజుగా మారింది. తాజాగా శంకుస్థాపనల ఫైట్ మొదలైంది. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు మేయర్ సురేష్‌బాబు (వైసీపీ) - ఎమ్మెల్యే మాధవీరెడ్డి(టీడీపీ) లు పోటీపడుతున్నారు. రెండు రోజులుగా ఇరువురు నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కడప గల్లీల్లో పరుగులు పెడుతున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం మొదలు 2022-23, 24 సంవత్సరానికి 15వ ఫైనాన్స్ పనులకు సంబంధించి రూ.10.67 కోట్ల విలువైన 127 పనులకు ఎమ్మెల్యే ఒకే శిలాఫలకంతో శంకుస్థాపన చేయగా అవే పనులకు తిరిగి మేయర్, వైసీపీ కార్పొరేటర్లు శంకుస్థాపనలు చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

అయితే కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి అనూహ్యంగా తెరపైకొచ్చి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) సహకారంతో కార్పొరేషన్ కమీషనర్ మనోజ్‌రెడ్డిని వెంటపెట్టుకుని సోమవారం 2వ డివిజన్ పరిధిలోని దేవుని కడపలో ఈ తతంగాన్ని ముగించారు.

కడప కార్పొరేషన్‌పై పట్టుసాధించేందుకు మేయర్ సురేష్‌బాబు- కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డిలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పోడియంపై సీటు తొలగించడంతో తిరిగి అక్కడే సీటు వేసే వరకు పట్టువదలకుండా పోరాడిన ఎమ్మెల్యే అనుకున్నది సాధించింది. ఈ క్రమంలో పలు రాజకీయ పరిణామాలో చోటు చేసుకున్నాయి. మేయర్ సురేష్‌బాబు ఇంటిపై కొంత మంది మిగతా 2పేజీలో

### పేదరికాన్ని రూపుమాపేందుకే..

# స్వర్ణ ఆంధ్ర విజన్



- జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్
- త్వరలో గ్రామ, వార్డు సభల నిర్వహణ

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో పి4 సర్వే నిర్వహణపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో పి24 నిర్వహణపై రాష్ట్ర సమగ్ర టీమ్ ప్రతినిధి సాయి సాత్విక్ పవర్ పాయింట్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను తయారు చేసేందుకు గ్రామ వార్డు సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామసభల నిర్వహణకు 17వ తేదీ లోపు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి.. ఈ నెల 18 నుండి ఆగస్టు 5వ తేదీ వరకు సర్వే నిర్వహించడం ..మిగతా 2పేజీలో

### వన్య ప్రాణులను వేటాడి చంపిన

# వ్యక్తి అరెస్ట్

అట్లూరు, మేజర్‌న్యూస్: సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అట్లూరు మండలం, చెల్లంగారి పల్లి సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి అభయారణ్యంలో ముగ్గురు వ్యక్తులు వన్యప్రాణులను వేటాడి చంపారు ..మిగతా 2పేజీలో



### కడప అభివృద్ధే తన

# లక్ష్యం

- రూ,5.03 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవి శంకుస్థాపన

కడపరూరల్ మేజర్‌న్యూస్: కడప నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ప్రభుత్వం విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి పేర్కొన్నారు. పలు డివిజన్లలో రూ, 5.03 కోట్ల రూపాయల 15 అభివృద్ధి పనులకు ..మిగతా 2పేజీలో

# పేదరికాన్ని రూపుమాపేందుకే.. స్వర్ణ ఆంధ్ర విజన్

(మొదటి పేజీ తరువాయి)




జరుగుతుందన్నారు. అందుకు సంబంధించి మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఈనెల 17, 18వ తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లాలో ఇప్పటికే జిల్లాలో 78 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ - పి 4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో జులై 17 నుండి ఆగస్టు 5 లోపల గ్రామసభలను నిర్వహించి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సర్వేలో ప్రతి రోజు కీ పర్ఫార్మెన్స్ ఇండికెటర్ నివేదికను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం చేయాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సీపీవో హజరతయ్య, డిఆర్డీఏ, డ్వామా పీడీలు రాజ్యాలక్ష్మి, ఆది శేషారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, డిపిఓ ఏవో ఖాదర్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను వేటాడి చంపిన అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

గోపవరం మండలం వెంకటరామాపురం గ్రామానికి చెందిన బొడిమి గుంట రమణయ్య ను సోమవారం రాత్రి అరెస్టు చేసినట్లు సిద్దవటం అటవీశాఖ క్షేత్ర అధికారి కళావతి తెలిపారు. స్థానిక అటివిశాఖ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ మాకు రాబడిన సమాచారం మేరకు తమ అటవీ సిబ్బందితో వెళ్లి పెనుసిల లక్ష్మీ నరసింహ అభయారణ్యంలో వన్యప్రాణి అయిన, కొండ గొర్రెను ముగ్గురు వ్యక్తులు నాటు తుపాకీతో వేటాడి చంపి, మాంసాన్ని పెద్ద మొత్తంలో విక్రయించడానికి ప్రక్కన పెట్టుకుని కొంత మాంసాన్ని అడవిలో వండుకొని తినితుండగా సోమవారం రాత్రి దాడులు చేశామని ఈ దాడిలో రమణయ్యను అదుపులోకి తీసుకున్నామని, మరో ఇద్దరు పారిపోయారని తెలిపారు, పారిపోయిన వ్యక్తులు అట్లూరు మండలం చెల్లంగారి పల్లి గ్రామానికి చెందిన గుమ్మల వెంకటసుబ్బయ్య, గుమ్మల శీను లు పారిపోయారని వీరి ఆచూకీ కోసం సిద్ధవటం, అట్లూరు, భాకరాపేట, బద్వేలు, పలు గ్రామాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు ఈ ఆపరేషన్ లో 6 వన్నె ప్రాణుల కాళ్లు వండిన మాంసం కత్తులు, టార్చి లైట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని పట్టుబడ్డ ముద్దాయిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు చేయించి సిద్ధవటం కోర్టులో హాజరు పరిచామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు వన్యప్రాణులు వేటాడిన వాటికి హాని తలపెట్టిన చట్టాలు చాలా తీవ్రంగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ వన్యప్రాణుల సంరక్షణ కొరకై పాటుపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

# అదే..లొల్లి!

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ సానుభూతిపరులు చెత్త వేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. మరోవైపు మేయర్ తన కుటుంబ సభ్యుల పేర్లతో కార్పొరేషన్ కాంట్రాక్టు పనులు చేసి అవినీతికి పాల్పడారని ఎమ్మెల్యేతో పాటు కొంత మంది టీడీపీ నేతలు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించిన విజిలెన్స్ మున్సిపల్ శాఖ కమీషనర్‌కు నివేదిక ఇచ్చింది. నిన్ను ఎందుకు పదవి నుంచి తొలగించవద్దో చెప్పాలని కమీషనర్ మేయర్‌ను కోరడం, ఆయనకు గడువు ఇవ్వడంతో మేయర్ సురేష్ కోర్టు మెట్లు ఎక్కి ఉపశమనం పొందారు. అయితే తాజాగా మేయర్ - ఎమ్మెల్యే మధ్య అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు సంబంధించి పోరు మొదలైంది. కడప కార్పొరేషన్ పరిధిలో సుమారు 4లక్షల పైచిలుకు జనాభా ఉంది. కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1,2వ విడత, 2022-23 ఆర్థిక సంవత్సరం మొదటి విడతకు రూ.238.30 లక్షలతో 36 పనులు, 2022-23కు సంబంధించి 2వ విడత రూ.411.25 లక్షలు, 2023-24 మొదటి విడతకు సంబంధించి రూ.418.24 లక్షలతో 34 పనులతో కలిపి రూ.1067.79 లక్షలతో 127 పనులు మంజూరయ్యాయి. వీటికి ఈ మేరకు టెండర్లు ఖరారు చేశారు. ఇందులో 59 సీసీ రోడ్లు, డ్రైన్స్, 74 సీసీ రోడ్లు, 8 చోట్ల తాగునీటి సరఫరా పనులు, వీధిలైట్లు పనులు చేపట్టాల్సి ఉంది. అయితే టెండర్లు పూర్తయినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. దీనికి కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యమేననే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేసి వివరాలు పంపితేనే తిరిగి నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో పనులపై పురోగతి ప్రారంభమైంది. అయితే ఇక్కడే వైసీపీ - టీడీపీ రోడ్డెక్కాయి. పనులను కార్పొరేషన్‌లో డివిజన్ల వారీగా శంఖుస్థాపన చేసి ప్రారంభించాలని మేయర్ సురేష్‌బాబు కార్పొరేటర్లు భావించి కార్యాచరణ రూపొందించుకున్నారు. ఏరోజు ఎక్కడ కార్యక్రమం నిర్వహించాలి షెడ్యూలు సిద్ధం చేసుకున్నారు. ప్రజల్లోకి బలంగా వెళ్ళేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. సోషల్‌మీడియాలో కూడా సర్క్యులేట్ అయింది. అయితే కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి అనూహ్యంగా తెరపైకొచ్చి 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేశారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) సహకారంతో కార్పొరేషన్ కమీషనర్ మనోజ్‌రెడ్డిని వెంటపెట్టుకుని సోమవారం 2021-22 ఆర్థిక సంవత్సరం మొదలు 2022-23, 24 సంవత్సరానికి 15 ఫైనాన్స్ పనులకు సంబంధించి రూ.10.67 కోట్ల విలువైన 127 పనులకు ఎమ్మెల్యే ఒకే శిలాఫలకంతో శంకుస్థాపన చేశారు. 2వ డివిజన్ పరిధిలోని దేవుని కడపలో ఈ తతంగాన్ని ముగించారు. దీంతో వైసీపీ నేతలు కంగుతిన్నారు. తాము కార్యచరణ రూపొందించుకుంటున్న తరుణంలోనే ఎమ్మెల్యే దూకుడుగా వ్యవహరించి ఒకేసారి 127 పనులకు శంకుస్థాపన చేయడంతో మేయర్‌తో సహా కార్పొరేటర్లు షాక్‌కు గురయ్యారు.

**మేల్కొన్న వైసీపీ.. పరువు కాపాడుకునేందుకు యత్నం..**

వాస్తవానికి తమ షెడ్యూలు ప్రకారం ఈనెల 16న బుధవారం నుంచి నగరంలోని డివిజన్లలో కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. అయితే ఎమ్మెల్యే మాధవీరెడ్డి దూకుడుతో మేల్కొన వైసీపీ నేతలు తమ పరువు కాపాడుకునేందుకు మంగళవారం ఉదయమే 8 గంటల నుంచే శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టారు. 5వ డివిజన్ అశోక్‌నగర్‌లో కార్పొరేటర్ బండిప్రసాద్ అధ్యక్షతన మేయర్ సురేష్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలు పనులు ప్రారంభించారు. అనంతరం 12వ డివిజన్‌లో కార్పొరేటర్ శివకోటిరెడ్డి, 10 డివిజన్‌లోని ముత్తరాసుపల్లిలో కార్పొరేటర్ మల్లికార్జున, 9వ విడిజన్‌లో కార్పొరేటర్ గంగాదేవి, 11వ విడిజన్‌లో కార్పొరేటర్ లలిత భాస్కర్ వర్మ, 13వ డివిజన్‌లో కార్పొరేటర్ రామలక్ష్మణ్‌రెడ్డి, 14వ డివిజన్‌లో కార్పొరేటర్ కె.బాబు సారథ్యంలో పనులకు శంకుస్థాపన చేసి అయిందనిపించారు. మంగళవారం సాయంత్రం వరకు వైసీపీ నేతలు ఉరుకులు పరుగులతో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మరోవైపు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి మాత్రం బుధవారం కూడా అదే దూకుడును కొనసాగించారు. రూ. 5.03 కోట్ల విలువైన 15 పనులకు నగరంలోని 10 వ డివిజన్ నందు గల ముత్రాసపల్లి (చిన్న చౌక్ పోలీస్ స్టేషన్)లో శంకుస్థాపన చేశారు. ఇలా మేయర్ సురేష్‌బాబు - ఎమ్మెల్యే మాధవీరెడ్డి 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను అడ్డుపెట్టుకుని ఆధిపత్యం సాధించేందుకు ప్రయత్నించారు. ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మూడేళ్ళ క్రితం మంజూరైన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం ఏమిటి? కార్పొరేటర్లకు సంబంధం లేకుండా ఇలా ఇష్టానుసారం వ్యవహరించడం విడ్డూరంగా ఉందని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. అయితే కార్పొరేషన్ అభివృద్దే తమ లక్ష్యమని, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టాల్సిన పనులను తాము ప్రారంభించి నగరాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించామని ఎమ్మెల్యే మాధవీరెడ్డి చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ ఒకే పనికి ఇరువురు శంకుస్థాపనలు చేస్తున్నారు. దీనిపై అధికారులు కూడా నోరుమెదపడం లేదు. ప్రోటోకాల్, ప్రభుత్వ నిబంధనలు వంటివాటి గురించి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఇరుపార్టీల నేతల తీరు విమర్శలకు దారితీస్తోంది.

# గండికోటలో మైనర్ విద్యార్థిని దారుణ హత్య

ఆ కళాశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేశారు ఉదయాన్నే కళాశాలకు బయలుదేరిందని విద్యార్థి తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యంకు చెప్పారు. అయితే అనుమానంతో విద్యార్థిని తల్లిదండ్రులు కళాశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. అనుమానం వచ్చి విద్యార్థిని తల్లిదండ్రులు పొద్దుటూరులోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విద్యార్థి అదృశ్యం పై ఫిర్యాదు చేశారు. ఎర్రగుంట్ల మండలం హనుమనుగుత్తి గ్రామానికి చెందిన లోకేష్ అనే వ్యక్తి మైనర్ విద్యార్థిని వైష్ణవి ను ప్రేమ పేరుతో ట్రాప్ చేసినట్లు సమాచారం తెలుసుకున్నారు. ఈ తరుణంలోనే ఈ మంగళవారం ఉదయము గండికోటలో ఓ మైనర్ విద్యార్థిని ముళ్లపదలో హత్యకు గురైనట్లు సమాచారం వచ్చింది వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి ముమ్మరంగా విచారణ చేపట్టారు.

**సిసి ఫుటేజ్ లో రికార్డు ద్వారా అనుమానితుడు గుర్తింపు**

గండికోటలో విద్యార్థిని అత్యక గురైందని తెలుసుకున్న వెంటనే పోలీసులు ఆ మార్గాన ఉన్న సిసి ఫుటేజ్ లను అన్నిటిని పరిశీలించారు. లోకేష్ అనే వ్యక్తి ఉదయము పొద్దుటూరు లోనే ద్విచక్ర వాహనంలో మైనర్ విద్యార్థిని వైష్ణవి ని ఎక్కించుకున్నారు. తిరిగి ఉదయము 10.47 నిమిషాలకు గండికోట నుంచి బైకులో లోకేష్ ఒక్కడే బయటకు వస్తున్నట్లు సిసి ఫుటేజ్ రికార్డు ద్వారా తెలుస్తోంది. అదే రోజు సాయంత్రం వరకు ఇలాంటి ఆత్రుత అక్కడ లభించలేదు. కానీ అదే రోజు సాయంత్రము గండికోట పై భాగంలో మైనర్ విద్యార్థినికి సంబంధించిన కాలేజీ బ్యాగు, చున్ని కనిపించాయి. దీంతో చుట్టుపక్కల వారు గాలింపు చేశారు అయినా మైనర్ విద్యార్థిని ఆచూకీ లభించలేదు. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న పోలీసులు కూడా గాలింపులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంలోనే అనుమానితుడైన లోకేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ పట్టినట్లు తెలుస్తోంది. అతని ఇచ్చిన సమాచారం మేరకు మైనర్ బాలిక మృతదేహం ఉన్న ప్రాంతాన్ని పోలీసులు కుటుంబ సభ్యులు మంగళార ఉదయము గుర్తించినట్లు గుర్తించారు. మైనర్ విద్యార్థిని హత్య చేసినట్లు నిర్ధారించుకున్న పోలీసులు అసలు ఒకరే ఇంత దారుణ హత్యకు పాల్పడతారా..? లేదా ఈ కేసులో మరి కొంతమంది ఏమైనా ఉన్నారా..? అనే వివిధ కోణాలలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. పోలీసులు డాగ్ స్క్వాడ్ వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు కోసం జమ్మలమడుగు పోలీసులు విచారణ అనంతరం పూర్తి వివరాలను



మీడియాకు వెల్లడిస్తామని తెలియజేశారు.

## గండికోటలో సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



జమ్మలమడుగు మండల పరిధిలోని గండికోట ప్రాంతంలో సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొద్దుటూరు వన్ టౌన్ లో మైనర్ విద్యార్థిని అదృశ్యంపై వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపడుతున్నామన్నారు. గండికోటలో ముళ్లపదలో మైనర్ బాలిక మృతదేహం లభ్యం కావడంతో విచారణ అన్ని కోణాల్లో చేపడుతున్నామన్నారు. త్వరలో పూర్తి వివరాలను మీడియాకు తెలియజేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ప్రొద్దుటూరు డిఎస్పి లు వెంకటేశ్వరరావు, భావన , జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# కడప అభివృద్ధే తన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అభివృద్ధిని విస్మరించి పాలన సాగించారని వారు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే రోడ్లు, కాలువలు, స్మశానాల అభివృద్ధి జరిగిందని గతాన్ని గుర్తు చేశారు. కూటమి పాలనలో అన్ని విధాల అభివృద్ధి జరిగి తీరుతుందని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, ఆర్థికంగా దిగజార్చి వారు మాత్రం ఆర్థికంగా ఎదిగారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. అనంతరం అశోక్ నగర్ మసీ దు వద్దనుండి సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం నిర్వహించి, హామీల అమలు కరపత్రాలను స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు .

# ఇంటర్ విద్యార్థిని హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తాం!

## జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** గండికోటలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని హత్యకు గురికావడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిందితులు ఎంత టివారైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు జూనియర్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గండికోటలో దారుణ హత్యకు గురికావడంపై ఆమె విచారం వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తంచేశారు. మహిళలు, బాలికలపై హత్యలకు, హత్యాచారాలకు పాల్పడితే సహించేది లేదని, ఉక్కుపాదంతో అణచివేస్తామని స్పష్టంచేశారు. అటువంటి మానవ మృగాళ్లకు అదే చివరి రోజు అని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత హెచ్చరించారు.

# పిపి కుంట గ్రామంలో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం..!

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయం..
## హెల్మెట్ ధరించండి మీ విలువైన ప్రాణాన్ని కాపాడుకోండి - రూరల్ ఎస్సై శ్రీకాంత్..



**బద్వేల్ (గోపవరం) మేజర్‌న్యూస్ :** గోపవరం మండలంపిపి కుంట గ్రామంలో ట్రాఫిక్ పై వాహనదారులకుఅవగాహన కార్యక్రమాన్ని మంగళవారం రూరల్ ఎస్సై శ్రీకాంత్ రూరల్ పోలీస్ సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ వాహనదారుడు మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయంఅని అదేవిధంగా మోటార్ వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడుహెల్మెట్ ధరించి ప్రయాణించడం వల్ల మీ విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలన్నారు. వాహనాలు నడిపే వాహనదారుడు నిర్లక్ష్య ధోరణిలో నడపడం వల్ల ప్రమాదానికి గురై ప్రాణా నష్టం జరిగితే మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబం మీపై ఆధారపడిఉన్నదనివాహనదారులువాహనాల నడపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాహనాలు నడిపే వారి ఆరోగ్య భద్రత కోసమై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని ఆయన వాహనాలు నడిపి ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా వారి ఇంటికి క్షేమంగా వెళ్లి కుటుంబంతో సంతోషంగా ఉండేందుకు అదేవిధంగామీ ఆరోగ్య భద్రత కొరకుపోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఏవైనా ప్రమాదాలు వాటిలో అయినా లేక అసాంఘిక కార్యక్రమాలు మీ దృష్టికి తెలిసిన వెంటనే సమాచారాని పోలీసులకు 112 ఫోన్ చేసి తెలియజేయవ లెనని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి పాలనపై ప్రజలు సంతోషం

## టిడిపి సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని టిడిపి సీనియర్ నేత, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కుమ్మరాంపల్లి, ఎస్టీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గడిచిన ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని అవగాహన కల్పించారు. విజన్ కలిగిన సిఎం చంద్రబాబు అని, నియోజకవర్గ అభివృద్ధికి బిటెక్ రవి కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రజా సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అలాగే గండి ఆలయానికి సంబంధించి గత కొన్ని దశాబ్దాలుగా తమ కుటుంబ సభ్యులు ఛైర్మన్ గా కొనసాగుతున్నట్లు ప్రస్తుత చైర్మన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో తమ ప్రభుత్వం దిగిన వెంటనే పాలక మండలి ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నైతిక విలువలు కలిగి ఉంటే రాజీనామాకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, రామగంగిరెడ్డి, నాయకులు ఎక్సఆర్మీ రెడ్డయ్య, బాలప్రతాప్, వేమాకుమార్, డక్కారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద ప్లేక్సీని ఏర్పాటు చేసిన కేసులో ఇద్దరు అరెస్ట్

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో గత శనివారం రోజున ఆర్ట్స్ కాలేజీ వద్ద వివాదాస్పద బ్యానర్ ఏర్పాటుచేసి అందులో రెండు రాజకీయ పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించే విధంగా ఫ్లెక్సీ, తయారు చేయించారు, ఈ విషయమై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు లోతుగా విచారించి మంగళవారం మధ్యాహ్నం కడప నగరం బి కే యం స్ట్రీట్ చెందిన నారపు రెడ్డి నాగార్జున రెడ్డి , రాజారెడ్డి వీధికి చెందిన అమృతరాజా లను పిర్యాదుపై క్రైమ్ నెంబర్ 148/2025, U/s 61(2), 196, 353(2), 352 r/w 3(5) BNS% మేరకు కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి, మంగళవారం రోజు మధ్యాహ్నం అరెస్ట్ చేయడం అయినది. పై ఇద్దరి ముద్దాయిలను లీగల్ ప్రాసెస్ అనంతరం గౌరవ కోర్ట్ కు పంపడం జరిగింది. ఎవరైనా కాని తమకు గల వాక్ స్వాతంత్రపు హక్కు ను దుర్వినియోగం చేస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోబడును. ఫ్లెక్స్ ప్రింటింగ్ తయారు చేయు వారికి పోలీస్ సూచనలు చేశారు. వివాదాస్పద అంశాలు కలిగిన బ్యానర్ లు తయారు చేయకూడదు. వివాదాస్పద అంశాలు కలిగిన బ్యానర్లు తయారు చేయమని మీ వద్దకు ఏదైనా సమాచారము వచ్చిన వెంటనే సంబధిత పోలీస్ స్టేషన్ కు తప్పకుండ తెలియజేయవలెను. బ్యానర్ క్రింద ప్రింటింగ్ ప్రెస్ పేరు, ఫోన్ నెంబర్ ను తప్పకుండా ముద్రించవలెను.

# కూటమి మోసాలను ప్రజలకు వివరిద్దాం

## మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు మోసాలను క్షేత్రస్థాయిలో గడపగడపకు వెళ్లి వివరించాలని శెట్టిపల్లి రఘురామిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం అల్లాడుపల్లి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణ మండపములో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మోసాలకు వెన్నుపోటుకు అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు. చంద్రబాబు ఏడాదిపాళ్లంతా అమలు కానీ అబద్దపు హామీలతో సాగిందని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజల వద్దకు వెళుతున్న మంత్రులు ఎమ్మెల్యేలు కూటమి మేనిఫెస్టో పట్టుకుని వెళ్లి చర్చించె దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. నియోజకవర్గాల విభజన జరిగి 225 అసెంబ్లీ స్థానాలు అవుతున్నాయని, త్వరలో జంబ్లీ ఎన్నికలు రావడం కాయమని, ఆ ఎన్నికలల్లో 225 అసెంబ్లీ స్థానాలల్లో వైస్సార్సీపీ గెలవడం కాయమన్నారు. సంక్షేమ పథకాల రూపకర్త జగన్మోహన్ రెడ్డి అని చెప్పిన ప్రకారం అన్ని వర్గాల వారికి సంక్షేమము అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య, మాజీ జడ్పీటీసీ బాల నరసింహా రెడ్డి, టి.ఓ. పల్లి రవీంద్రనాథ్ రెడ్డి, లక్ష్మీపేట నారాయణరెడ్డి, మాదూరు వినయ్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగివేమన విశ్వవిద్యాలయంలో... ఆప్కాస్ ఉద్యోగులకు అందని జీతాలు

## నాలుగు నెలలుగా ఈఎస్ఐ. పీఎఫ్. నిలిపివేత - ఉద్యోగులకు అందని ఈఎస్ఐ వైద్య సేవలు
## సమస్యల పరిష్కారానికై వైవియు రిజిస్టర్ పి.పద్మాకు ఫిర్యాదు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** కడప యోగి వేమన విశ్వవిద్యాలయం లో పనిచేసే ఆప్కాస్ ఉద్యోగుల పరిస్థితి దీనమైన స్థితిలో ఉన్నారు. దేవుడు వరమిచ్చిన పూజారి వరం ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల్లో పని చేసే ఆప్కాస్ ఉద్యోగులు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెల జీతాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ కడప యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆప్కాస్ ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు అందని పరిస్థితి ఏర్పడింది. యూనివర్సిటీలో ఫైనల్స్ డిపార్ట్మెంట్లో ఉద్యోగులు సకాలంలో బిల్లులు చేయడం లేదన్న ఫిర్యాదులు ఆప్కాస్ ఉద్యోగులు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. మార్చి నుంచి జూన్ వరకు పిఎఫ్. ఈఎస్ఐ. జమ కాకపోవడంతో ఉద్యోగులకు కార్మిక భీమా వైద్యశాలలో వైద్య సేవలు అందని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై మంగళవారం వైవియు రిజిస్ట్రర్ పి పద్మను ఆప్కాస్ ఉద్యోగులు కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. గతంలో తమకు ప్రతినెల జీతాలు సక్రమంగా అందివని పీఎఫ్ ఈఎస్ఐ జమ అవుతూ వచ్చాయని కానీ మార్చి నెల నుంచి జీతాలు సంబంధించి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన రిజిస్ట్రర్ పద్మ ఆశాఖకు సంబంధించిన ఉద్యోగులను పిలిచి విచారించారు. నాలుగు నెలలకు సంబంధించిన బిల్లులు తయారుచేసి నాదగ్గరికి తీసుకు రావాలని ఉద్యోగులను ఆదేశించారు. ప్రతి నెల జీతాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రర్ పద్మ ఆప్కా స్ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రిజిస్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో చంద్ర. అనిల్ కుమార్ రెడ్డి. రాధాకృష్ణ. శ్రీనివాసులు. అనిల్ రామాంజనేయులు రెడ్డి ఖాదర్ పలువురు ఆప్కాస్ ఉద్యోగులు కలిసిన వారిలో ఉన్నారు.


# సంక్షేమంపై ప్రజలకు అవగాహన : బయపురెడ్డి సూర్య నరసింహారెడ్డి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ప్రజలకుమంచిపాలనను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తుందని మండల టిడిపి నాయకులు బయపురెడ్డి సూర్య నరసింహారెడ్డి అన్నారు గత రెండు రోజులుగా చిన్న శెట్టి పల్లె గ్రామంలో సుపరి పాలనలోతొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు తల్లికి వందనం దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్రామాలలో రోడ్లు మౌలిక సదుపాయాలు యువతకు ఉద్యోగాల కల్పన రైతుల సంక్షేమం తో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వెళ్లడం జరుగుతుందన్నారు ఇంకా ప్రజలకు సంక్షేమం పథకాలు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని..!

### బాలయ్య పల్లె, మిద్దెల గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
### బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితీశ్ రెడ్డి



**బద్వేల్ (కాశి నాయన). మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం బాలయ్య పల్లె, మిద్దెల గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళ వారం బద్వేల్ టిడిపి కార్యాలయము నందు అందజేసిన బద్వేల్ టిడిపినియోజకవర్గ ఇంచార్జ్ రీతీశ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బద్వేల్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ రితీశ్ రెడ్డి మాట్లాడుతూసీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని పేద ప్రజలు అధిక డబ్బులు వేచించి వ్యాధికి సంబంధించి అధిక మొత్తము వేచించలేక ఇబ్బందులకు గురవుతున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది వారికి ఒక వరం లాంటిది అన్నారు. టీడీపీ కార్యాలయంలో కాశినాయన మండలం బాలయపల్లె, మిద్దెల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజల ఆరోగ్యానికి ,భద్రతకు కూటమి ప్రభుత్వం ఎప్పటికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాశి నాయనమండల టీడీపీ నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోలి రెడ్డి, క్రిష్ణారెడ్డి, జయరామిరెడ్డి,వెంకట రెడ్డి బాధ్యత కుటుంబాలు పాల్గొన్నారు..

# వేంపల్లెలో బాబు షూరిటి, మోసం గ్యారెంటి

### ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధి శూన్యం
### సంబంధిత క్యూఆర్ పోస్టర్లు విడుదల



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎస్ఆర్సీపి కార్యాలయంలో బాబు షూరిటి, మోసం గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఆ పార్టీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంబంధిత క్యూఆర్ పోస్టర్లు విడుదల చేశారు. గడిచిన ఏడాది కూటమి పాలనలో రాష్ట్రానికి, ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల మేనిఫేస్టోలో కూటమి పార్టీలు చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టినట్లు ధ్వజమెత్తారు. అలాగే గత వైఎస్ఆర్సీపి పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిని గుర్తు చేశారు. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బాబు షూరిటి, మోసం గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవి కుమార్ రెడ్డి, సీనియర్ నేత రామచంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ఆయా విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17న గుండె సంబంధిత వైద్యులు రాక



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఈనెల 17న ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మరిన్ని సమాచారం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు

### జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్





**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం రైతులకు ఓ అద్భుత అవకాశం అని, కొత్తగా ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలనుకునే రైతుల కోసం నమోదు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగ్య స్వామ్య ప్రకృతి వ్యవసాయం – రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన వారి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాలానుగుణంగా నీటి లభ్యత తగ్గిపోతుండటం, వాతావరణ మార్పులు, నేల క్షీణత, అధిక సాగు ఖర్చులు వంటి సమస్యలతో వ్యవసాయ భద్రత ప్రమాదంలో పడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం ఒక సమగ్ర, స్థిరమైన పరిష్కారంగా ఎదుగుతోందని చెప్పారు. రసాయనాలను విడనాడి, పర్యావరణానికి అనుకూలంగా సాగు చేసే ప్రకృతి వ్యవసాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రజా రైతు సాధికార సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రోత్సహిస్తోందని వివరించారు. ఈ పద్ధతిలో జీవామృతం, బీజామృతం, మల్చింగ్, అంతర పంటలు, 365 రోజుల నేల కప్పివుంచడం వంటి ప్రక్రియలు ప్రధానంగా ఉంటాయన్నారు. ఇవి నేల ఆరోగ్యం మెరుగుపరచడంతో పాటు, వ్యవసాయ వ్యయాలను తగ్గించి దిగుబడులను పెంచుతాయన్నారు "ఈ ప్రకృతి వ్యవసాయ ఉద్యమంలో భాగస్వాములవ్వాలనుకునే రైతులు, యువ రైతులు , ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరిని తాము హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. శిక్షణా అవకాశాలు, సాంకేతిక సహాయం, మార్కెట్‌కు అనుకూలమైన సాగు పద్ధతుల కోసం వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మన భూమి, మన కుటుంబం, మన భవిష్యత్తు కోసం ప్రకృతి మార్గంలో అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఇది పూర్తిగా ఉచిత సేవ అని ఎలాంటి ఫీజులు ఉండవన్నారు. నమోదు చేసిన రైతులకు శిక్షణ కార్యక్రమాలు, మార్గదర్శక పుస్తకాలు, సాంకేతిక సహాయం లభిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం చేయాలనుకునే ఆసక్తి ఉన్న రైతులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని తమ కార్యాలయంలో సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు.

# ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్‌లో ఉచిత విద్య అందించాలి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ ఇరవై ఐదు మందికి ఉచిత విద్య అందించాలి.

మన జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి ఫీజుల రూపంలో వాళ్ళ రక్తాలు తాగుతు న్నాయి ఈ స్కూల్స్ లక్షలు లక్షలు ఫీజులు వసూల్ చేస్తున్న ఈ స్కూల్స్‌లో ఇరవై ఐదు మందికి ఉచిత విద్య అందించలేదా? ప్రైవేట్ స్కూల్స్‌లో కార్పొరేట్ స్కూల్స్ లో క్వా లిఫైడ్ టీచర్స్ లేరు పదవ తరగతి పాస్ ఐన వాళ్ళని టి.టి . సి చదివిన వాళ్ళ ని ఇంటర్మీడియట్ చదివిన వాళ్ళని పెట్టుకొని చదువు చెప్తున్నాయి. ఈ స్కూల్స్ విద్యార్థులు ఆడుకోవడానికి సరైన ప్లే గ్రౌండ్ కూడా ఉండవ్ ఈ ప్రైవేట్ స్కూల్స్‌లో కార్పొరేట్ స్కూల్స్ లో ఒక వేళా గ్రౌండ్ ఉన్న కూడా ఐదు వందల మీటర్ల లోపు ఉండాలని వీళ్ళకి తెలియదా ఆ విషయం కూడా స్కూల్స్ లో షూస్ యూనిఫామ్, బుక్స్ లు అని లక్షలు లక్షలు తీసుకుంటున్నారు.. వీటి గురించి ఏ గవర్నమెంట్ అడగకపోవచ్చు. విద్యార్థి సంఘాలుగా మేము అడు గుతాం. అలాగే ప్రతి స్కూల్స్ లోను ఇరవై ఐదు మందికి ఉచిత విద్య అందిం చాలని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సి.దినేష్ కుమార్ పులివెందుల పట్టణ అధ్యక్షుడు ఎల్. నరేష్ డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ప్రైవేట్ స్కూల్స్‌లో కార్పొరేట్ స్కూల్స్‌లో ఇరవై ఐదు మందికి ఉచిత విద్య అందించాలని దీని గురించి మండల ఎంఈఓ లకి జిల్లా డిఈఓ కి ఆర్జేడీకి కలెక్టర్‌కి చెప్పడం జరిగింది. కానీ ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా సమాధానాలు చెప్పకుండా కూర్చొని ఉన్నారు ఈ ప్రభుత్వ ఉద్యోగులు. ఈ విషయం పైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశిస్తున్నాం.. వీటి పైన ప్రభుత్వం ఎలాంటి సమాధానం ఇవ్వకపోతే మండల వ్యాప్తంగా కాదు , జిల్లాల వ్యాప్తం గా కాదు , రాష్ట్రాల వ్యాప్తాల విధంగా కాదు, దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఉద్యమిస్తాం అని హెచ్చరించారు.

# తాళాలు వేసిన ఇల్లే లక్ష్యంగా చోరీలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** పలుచోట్ల ఇలా చోరీలకు పాల్పడిన నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు, కడప డిఎస్పి వెంకటేశ్వర్లు మంగళవారం వివరాలు వెల్లడించారు, కడప నగరంలో చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిసర ప్రాంతాలలో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో చిన్న చౌక్ సిఐ ఓబులేష్, ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి లు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి నల్గొండ జిల్లా భువనగిరికి చెందిన గజ్జల శ్రీనివాస్‌ను మంగళవారం ఉదయం దేవుని కడప ఆర్చి వద్ద అరెస్టు చేశారు, అతని వద్దనుండి ఏడు గ్రాముల బంగారు బుట్ట కమ్మలు, ఉంగరము, 1 కేజీ 500 గ్రాములు వెండి వస్తువులు, ఆరు చేతి గడియారాలు, రెండు కెమెరాలు, ఒక హెూండా యూనికాన్ మోటార్ సైకిల్ ద్విచక్ర వాహనము స్వాధీనం చేసుకున్నారు, ఇతని పైన ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో దాదాపు 15 నుంచి 20 కేసులు ఉన్నట్లు డిఎస్పి తెలిపారు, నగరంలోని ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు, ప్రజలు ఇల్లు వదిలి ఎక్కడికైనా వెళ్తున్న సందర్భంలో ఇంటిలో విలువైన వస్తువులు ఉంచకుండా బ్యాంకు లాకర్లలో లేదా ఇతర మార్గాలలో విలువైన వస్తువు లు భద్రపరచుకోవాలని ఆయన కోరారు, నిందితులను పట్టుకోవడానికి కృషిచేసిన సీఐ ఓబులేసు, ఎస్సై రాజరాజేశ్వర్,, రెడ్డి, సిసిఎస్ పోలీసులను చిన్న చౌక్ పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అభినందించారు,

# పెండింగ్ లో ఉన్న పారిశుద్ధ కార్మికులు వేతనాలు చెల్లించాలి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలో అన్ని పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అదేవిధంగా మండల కేంద్రం లోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలో పారిశుద్ధ కార్మికులు వేతనాలు కొంతమందికి 15 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని తమ గోడును అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను పరిష్కరించడం లేదని సమస్యలను పరిష్కారం కోసం గత ఐదు రోజుల నుండి పారిశుద్ధ కార్మికులు విధులకు హాజరుకాకుండా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు స్పందించకపోవడంతో బ్రహ్మంగారిమఠం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి, పెద్దుళ్ళపల్లె ప్రభాకర్ వారి సమస్యలను పరిష్కరించే కోసం మండల ప్రజాపరిషత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనులు చేస్తూ వీధుల తిరిగి చెత్త ను సైకిల్ ఊరి చివరికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. వారి వేతనాలు అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి మంచి సేవలందిస్తా

### వైసిపి యువజన అధ్యక్షులు మహబూబ్ బాషా



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగ కమిటీ అధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషాను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు అందించింది ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అందించినందుకు పార్టీకి మంచి సేవలను అందిస్తానన్నారు ఈ పదవి నియామకానికి తోడ్పడిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సహకారం అందించిన రాజుపాళెం మండల వైఎస్ఆర్సిపి నాయకులు పాలూరు ఇంద్రసేనారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు వైఎస్ఆర్సిపి రాజుపాళెం మండల యువజన విభాగ కమిటీలో అధ్యక్షులతోపాటు ఇద్దరు ఉపాధ్యక్షులు ముగ్గురు జనరల్ కార్యదర్శులు ఐదు మంది కార్యదర్శులు ఏడు మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు.

# రక్తదాన శిబిరాలు విజయవంతం చేయండి




**మైదుకూరు మేజర్‌న్యూస్** :-రక్తదాన వారోత్సవాల్లో భాగంగా స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా 16 వతేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి మైదుకూరు పట్టణంలోని మేధా డిగ్రీ కాలేజ్ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, వనిపెంట రోడ్డులోని శ్రీ బాల శివ మహారాజ్ డిగ్రీ కళాశాలలో, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ నందు నందు రక్తాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో బ్లడ్ బ్యాంకు నందు రక్త నిల్వలు లేకపోవడంతో ప్రమాదాలలో గాయపడిన వారు మరియు గర్భిణీ స్త్రీలు ఇతర చికిత్సల కొరకు సకాలంలో రక్తం అందక చాలామంది ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని జూలై 16వ తేదీ బుధవారం నాడు మైదుకూరు నందు జరిగే రక్తదాన శిబిరాల నందు రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా భావించి 18 సంవత్సరాల నిండి ఆరోగ్యవంతులైన యువతీ యువకులు మరియు స్వచ్ఛంద రక్తదాతలు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తాదానం చేసి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్, యడవల్లి హరేరామ్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, ములపాకు నాగేశ్వర్ రెడ్డి,నరేంద్ర లు పాల్గొన్నారు


# రక్తదాన శిబిరముకు విశేష స్పందన




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్**: యర్రగుంట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కడప జిల్లా స్వచ్ఛంద సేవ సంస్థలు మరియు అగాపే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, అగపే ఫౌండేషన్ చైర్మన్ కె జాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు వారం రోజులు పాటు కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ నందు రక్త నిల్వలు చాలా తక్కువ ఆవశ్యకత ఉన్నాయని తెలిపారు. కావున 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యకరంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు.. రక్తదానం చేయడం వల్ల పాత కణాలు పోయి కొత్త కణాలు రావడంతో ఎంతో ఆరోగ్యకరంగా ఉంటామని తెలియజేశారు. ప్రయోగశాలలోనూ తయారు అవ్వనిది రక్తం మాత్రమే అలాంటి రక్తాన్ని మనిషి మాత్రమే దానం చేయగలరని అన్నారు..రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని ఆ లాభాలను గురించి అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఈశ్వర్ రెడ్డి,జీవి లోకేశ్వర్ రెడ్డి,ఎల్వి శివరామిరెడ్డి,పివి రమణారెడ్డి మానవతా చైర్మన్ రఘురామిరెడ్డి జూటూరు విజయ్ కుమార్,రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం-బనకచర్ల ఆచరణ అసాధ్యం

### - ఈ ప్రాజెక్ట్ గుదిబండగా తయారవుతుంది.. - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్** :పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ ఆచరణ అసాధ్యమని, ఇది రాష్ట్రానికి గుదిబండగా తయారవుతుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పైన కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరగబోయే సమావేశంలో తెలంగాణ ట్రాప్ లో పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత అన్యాయం చేయొద్దని ఏపి సిఎం చంద్రబాబుకు సూచించారు. గోదావరి మిగులు జలాలు ఎక్కువగా ఉన్నాయని, కొన్ని మేము వాడుకుంటాం..కొన్ని మీరు వాడుకోండని తెలంగాణ ప్రభుత్వానికి చంద్రబాబు సూచించడం అవగాహన రాహిత్యమన్నారు. దీని వల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్ట పోతుందన్నారు. అలాగే పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రం అప్పుల కుప్ప అవుతుందని, ఈ ప్రతిపాదనను విరమించు కోవాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విధ్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలపై విమర్శలు విడ్డూరం

### ప్రజలిచ్చిన పంచ్ సరిపోదా? టిడిపి మండల కన్వీనర్ ఎస్. పి. జి. ఆర్.

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** ఒక్క ఛాన్స్ అంటూ గద్దెనెక్కిన వైఎస్ఆర్సిపి ప్రజల మనోభావాలతో ఎలా ఆడుకుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే... మీ పాలనపై విసిగి వేసారిన జనం చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను నమ్మి 2024 ఎన్నికలలో అఖండ మెజారిటీతో 164 సీట్లు ఇచ్చి పార్టీని గద్దె నెక్కించారని ,,, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో చెప్పినవి చేసి చూపిస్తూ ఉండటం మీకు కనిపించడం లేదా అంటూ ఏ ముఖం పెట్టుకొని “”రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో “”అంటూ ప్రజల్లోకి వెళతారని,, అలా వెళ్లినా మాకు ఏమీ అభ్యంతరం లేదని ప్రజలే మీకు తగిన సమాధానం ఇస్తారని తెలుగుదేశం పార్టీ పెండ్లిమర్రి మండల కన్వీనర్ ఎస్. పి. జి. ఆర్. వై.ఎస్ఆర్.సీపీ నాయకుల పై మండిపడ్డారు... ఓడిపోయి సంవత్సరమే అయినా మీరు ఎన్నో సంవత్సరాలు అయినట్లు భ్రమ పడుతూ అధికార దాహంతో రాష్ట్ర ప్రభుత్వం పై అవాకులు చెవాకులు మాట్లాడుతూ ఉండటం విడ్డూరంగా ఉందని మీ ప్రభుత్వం వచ్చే అవకాశాలు చాలా దూరంగా ఎండమావిని గుర్తుకు తెస్తోందని



అంతవరకు ప్రశాంతంగా ఉంటే బాగుంటుందని ఆయన సలహా ఇవ్వటం విశేషం...

# భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలో కమ్మవారిపల్లి గ్రామనివాసి, రంగసముద్రం చెరువు నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి వీరచెంద్రాయుడు భూ ఆక్రమణపై సమగ్రమైన విచా రణ చేపట్టాలని వైస్సార్సీపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మినారాయణరెడ్డి మంగళవారం తహశీల్దార్ చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లరూపాయలతో కాంట్రాక్ట్ పనులు చేసే క్లాస్ -1 కాంట్రాక్టర్ తెల్లరేషన్ కార్డు లేని చెరుకూరి వీర చెంద్రాయుడు కీ 2017లోఎలా డికేటి పట్టా మంజూరు చేశారని ప్రశ్నించారు. రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 75 లో విస్తీర్ణం 3.22ఎకరాలుడికేటిపట్టా భూమి వారికీ ఎలా సంక్రమించిందన్నారు. సర్వే నెంబర్ 62 లో 0.80 సెంట్లు. సర్వేనెంబర్ 63లో3.50 ఎకరాలు 10-10-2012 నుంచి 2019 సంవత్సరం వరకు చెరుకూరి చెన్నకృష్ణయ్య తండ్రి చెన్న కేశవులు పేరుతోఆన్ లైన్, అడంగల్, 1బి,వెబ్ ల్యాండ్ నందు నమోదై ఉంది.04-07-2019 లో చాటకొండు నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో ఆన్ లైన్ నందు నమోదైంది. 2019 నుండి 2021 లో (14-04-2021లో) చాటకొండు నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో ఎన్ఒసి కాపీలు కలెక్టర్ ఆదేశాల మేరకు రిలీజ్ కావడం,



బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యా లయం నందు రిజిష్టర్ చేయడం జరిగిం దన్నారు. కానీ ఆర్మీ రిజర్వేషన్ పట్టా ఎన్ఓసి చేయాలంటే పది సంవత్సరముల అనుభవం ఉండి ఉండాలని ఇది ఎలా సాద్యం అవుతుందని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేసి దోషులపై పోలీసు చర్యలు తీసుకోవా లన్నారు. సర్వే నెంబర్ 136-5 లో విస్తీర్ణం 5-00 ఎకరాలు సి.నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో ఆన్ లైన్ వెబ్ ల్యాండ్,మ్యానువల్ అడంగల్,1బి నందు నమోదు అయి ఉన్నది.ఇది కూడా ఆర్మీ రిజర్వేషన్ కలిగిన పట్టా అని, అయితే ఒకే వ్యక్తికీ ఆర్మీ కోటలో రెండు సార్లు పట్టా ఇవ్వవచ్చా ? అని అడిగారు.ఇతనికి మొదట సర్వె నెంబర్ 62లో 0.80 సెంట్లు. సర్వేనెంబర్ 63 లో 3.50 ఎకరాలు, మళ్ళీ సర్వేనెంబర్ 136-5 లో విస్తీర్ణం 5-00 ఎకరాలు ఎలా ఇస్తారు.దీనిపైన , నాగరాజు పైన పోలీసులు సమగ్ర విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. పోరుమామిళ్ల చెరువు నుంచి రంగసముద్రం చెరువులోకి సాగునీటి కోసం తీసిన పంట కాలువల వెడల్పు,పొడవులు రికార్డుల ప్రకారం ఎంత ఉన్నాయి. ప్రస్తుతం ఎంత వెడల్పు కలిగి ఉందన్నారు. కాలువ పూడ్చి అక్రమంగా నిర్మాణాలు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఈ కాలువ పై శ్రీ చైతన్య స్కూల్ దగ్గర నుండి చెరుకూరి చెంద్రాయుడు లాడ్జి దగ్గరవరకు ఏకంగా రూములు కట్టి వ్యాపారాలుచేస్తూ, బాడుగలు వసూలు చేస్తున్నారని, వీటి పైన సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

# అడ్డంగా కట్టేస్తున్నారు!

## ఇష్టారాజ్యంగా నగర వీధుల్లో స్పీడ్ బ్రేకర్ల నిర్మాణాలు, చోద్యం చూస్తున్న కార్పొరేషన్ అధికారులు



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నియోజవర్గ పరిధిలోని పలు కాలనీలలో ఇష్టారాజ్యంగా వేగనిరోధకా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నారు,ఎత్తుగా ఓ కట్ట మాదిరిగా నిర్మిస్తున్నడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు, ప్రమాదల నివారణ కోసం,,, వరద నీరు ఇళ్ల ముందుకు రాకుండా ఉండేందుకు డ్రైనేజ్ పైపు లు కాలవల్లోకి పెట్టేందుకు స్థానికులు ఎవరికి వారే మా ఇళ్ళ ముందు సిమెంట్ కట్టలు ఎత్తుగా కడుతున్నారు, విషయం తెలియక రాత్రి వేళలో రాకపోకలు సాగించే వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు ద్విచక్ర వాహనాలలో వెళ్లేందుకు కష్టంగా మారింది, ఎక్కడెక్కడ అంటే,,,, భాగ్యనగర్ కాలనీ, ఎన్జీవో కాలనీ,గంగమ్మ గుడి వీధి సభాపతి రోడ్డు, శంకరాపురం, కొండాయ పల్లె రోడ్డు, నెహ్రూ నగర్, చిన్న చౌకు, తదితర కాలనీలలో పదుల సంఖ్యలో స్పీడ్ బ్రేకర్లు కనిపిస్తున్నాయి, నిబంధనల ప్రకారం ట్రాఫిక్ పోలీసుల అనుమతితో లేదా కడప నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలోనే వాటిని ఏర్పాటు చేయాలి, కానీ కాలనీలలో ఎవరికి వారు ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారు, అయితే పలు ప్రాంతాలలో సిమెంటుతో ఎత్తుగా కట్టలాగా నిర్మిస్తున్నట్టడంతో ద్విచక్ర వాహనదారులు సమస్యలు తప్పడం లేదు, ముత్తరాజు పల్లె రోడ్డు లో ను హిస్టారీతన తవ్వకాలు చేపట్టి డ్రైనేజీ కాలువ కు పైప్ లైన్ వేసి మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి, అలాగే భాగ్యనగర్ కాలనీ లోను మెయిన్ రోడ్ నుండి మృత్యుంజయ కుంట లోకి వెళ్లేందుకు ఉన్న కనెక్టివిటీ రోడ్డును కాంట్రాక్టర్ చాలా ఎత్తుగా వేయడం వల్ల ద్విచక్ర వాహనదారులు కిందపడి న సంఘటనలు చాలా ఉన్నాయి, ఇప్పటికైనా కడప నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

# టీ.బి. వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమం...



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్.** నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుర్రాల చింతల పల్లి 104 క్యాంపెయిన్ నందు సీనియర్ సూపర్ వైజర్ సుధా మాధురి ఆధ్వర్యంలో టీబీ వ్యాధి పై అవగహన కల్పించారు..... రెండు వారల కు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి లేక పోవడము, బరువు తగ్గడం, గళ్ళలో రక్తం పడడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్ష చేసుకోవాలని ఒక్క పాజిటివ్ ఉన్న వ్యక్తి ద్వారా 15 మందికి సోకే ప్రమాదం ఉందని ఎంత త్వరగా టీబీ వ్యాధిగ్రస్తుని గుర్తించడం వలన ఇతరులకు సోకకుండా కాపాడ వచ్చని ఈ వ్యాధి బీదలకు ఎక్కువగా వస్తున్నందున పౌష్టికహారం కొఱకు నెలకు 1000 రూపాయలు చొప్పున 6 నెలలు వారి అకౌంట్ నందు జమ చేస్తారని తెలిపారు 6నెలలు మందులు క్రమం తప్ప కుండా ఖచ్చితంగా వాడితే టీబీ పూర్తిగా నయమౌతుందని తెలిపారు.... ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ రవీంద్రనాథ్, సెక్రటరీ వెంకట ప్రసాద్, ఎస్ టీ ఎస్ ప్రసన్న,, సి హెచ్ ఓ మౌనిక, డేటా ఎంట్రీ కృష్ణ, ఎ ఎన్ ఎమ్ వసంత, ఎమ్ పి హెచ్ ఏ వెంకట సుబ్బయ్య ఆశాలు దీన రాణి, అనురాధ పాల్గొన్నారు...

# మొక్కజొన్న, ఉల్లి పంటలలో సశరక్షణ చర్యలు చేపట్టండి

## మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రైతులు సాగుచేసిన మొక్కజొన్న, ఉల్లి పంటలలో సశరక్షణ చర్యలు చేపట్టండి అని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పొలం పిలుస్తుంది లో కార్యక్రమంలోభాగంగా మంగళవారం చల్లబసాయపల్లె గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతము ఉల్లి, మరియు మొక్కజొన్న సాగు చేసి ఉన్నారు, మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశమున్నది కావున తొలి దశ నుంచి చర్యలు తీసుకోవాలని కార్బోఫరాన్ 3జి గుళికలను సుడిలో రెండు గుళికలు వేసుకోవాలని తెలియజేశారు జొన్న మొక్కజొన్న మరియు సద్ద వితనోత్పత్తిలో సాగు చేసే రైతులు తప్పకుండా సదరు కంపెనీలతో గాని ఆర్గనైజర్లతో గాని అగ్రిమెంట్ చేసుకోవాలని రైతులకు సూచించారు అలాగే ఖరీఫ్ పంట కాలానికి పసుపు ఉల్లి మినుము వరి కంది మరియు వేరుశనగ పంటలకు బీమా చేసుకోవాలని రైతులకు తెలియజేశారు అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులు కాదో అవును గ్రామంలోని రైతు సేవా కేంద్ర పరిధిలో గ్రామ వ్యవసాయ సిబ్బంది దగ్గర తెలుసుకొని ఒకవేళ అర్హులు కాకపోతే ఫిర్యాదులో నమోదు చేయించి అర్హులైనట్టు చేసుకోవాలని, మండలానికి రెండు మూడు రైతు భరోసా కేంద్రాలకు యూరియా రెండు మూడు రోజుల్లో వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ వ్యవసాయ సాయాకురాలు సుప్రియ రైతులు పాల్గొన్నారు.

# కలమల్లలో ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో కృష్ణా నగర్ కాలనీకి చెందిన లక్షానిపల్లి సువార్తమ్మ (35) మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని కలమల్ల ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి మంగళవారం తెలియజేశారు ఆయన తెలిపిన వివరాల మేరకు కలమల్ల గ్రామంలోనే కృష్ణా నగర్ లో నివాసం ఉంటున్న సువార్తమ్మ డ్వాక్రా సభ్యురాలుగా ఉన్నట్టు 14.07.25 వ తేదీన డ్వాక్రా డబ్బులు కట్టాలని తన కొడుకు వెంకట్ అడగగా, అతను డ్వాక్రా కంతుకు డబ్బు తన తన వద్ద లేదని చెప్పగా ఆమె ఇంటిలోనికి పోయి చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుంది. వెంటనే చుట్టుపక్కల వారు చూసి ఆమెను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుండి కడప రిమ్స్ కు రిఫర్ చేయగా రిమ్స్ లో చికిత్స చనిపోయినది మృతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**పులివెందుల మేజర్ న్యూస్** .పులివెందుల డివిజన్ లోని పులివెందుల మండలంలో మంగళవారం ఎరువుల దుకాణాల పైన విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అన్ని జిల్లాలలో వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కడప జిల్లాలోని పులివెందుల మండలంలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ డిఎస్పి పి .మల్లికార్జున్ రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ వెంకటేశ్వర్లు మరియు స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి అదేవిధంగా స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ షాపుల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీ గురు బాలాజీ ఫర్టిలైజర్స్ షాప్ లో తనిఖీలు నిర్వహించి ఇందులో భాగంగా స్టాక్ రెజిస్టర్లు మరియు ఎరువుల నిలువలు ప్రత్యక్ష వినియోగం బదిలీ మిషన్ ద్వారా అమ్మకాలు వీటన్నిటిని క్లుప్తంగా పరిశీలించడం జరిగింది. అందులో ముఖ్యంగా ఫారం ఓ నమోదు కాని ఎరువులు అదేవిధంగా అనుమతి పారాలు లేని ఎడల సుమారు 5.92 లక్షలు విలువచేసే ఎరువులు అదేవిధంగా శిరీష ఫర్టిలైజర్స్ దుకాణంలో వివిధ కారణాల చేత సుమారు 15.36 లక్షల రూపాయల విలువచేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. 21 రోజు ల లోపల సంబంధింత పత్రాలు సమర్పించాలని లేనియెడల ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తగిన చర్లు తీసుకొని విజిలెన్స్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడిఎ కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారి గోవర్ధన్ అదేవిధంగా పులివెందుల డివిజన్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



## - సర్పంచ్ ఆదేశాలతో కొత్త ఫిల్టర్లు ఏర్పాటు

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది పాపాగ్ని నదిలో కొత్త ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. మంగళవారం పాపాగ్ని నదిలోని కొత్త నీటి ఫిల్టర్లను సర్పంచ్ పరిశీలించారు. వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజులుగా పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తక్కువ కావడం, దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. సమస్య పరిష్కారానికి సర్పంచ్, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నిధుల ద్వారా పాపాగ్ని నదిలో ఐదు నూతన ఫిల్టర్లు, పైపులను వేసి వాటర్ ట్యాంక్ లకు అనుసంధానం చేశారు. ఇకపై ఎలాంటి నీటి సమస్య ఉండదని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు కసిరెడ్డి ఆది, వార్డు సభ్యుడు సునీల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిదినంచెర్లలో డెంగ్యూ మాసోత్సవం



## జిల్లా మలేరియా అధికారి మనోరమ

**సింహాద్రిపురం మేజర్ న్యూస్** బిదినంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కడప జిల్లా మలేరియా అధిమలేరి మనోరమ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు , ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో దోమ కాటు వల్ల సంభవించే వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా వంటి వ్యాధులపై అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమ ప్రాధాన్యతను, ప్రతి శుక్రవారం ఇంటింటా నిల్వ నీటిని తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను నిరోధించగలమన్న సందేశాన్ని తెలియజేశారు. అదేవిధంగా వెక్టర్ కంట్రోల్ (దోమల నియంత్రణ)లో ఉపయోగించే పద్ధతుల గురించి, ఆరోగ్య కార్యకర్తలకు తగిన సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, పి. హెచ్. ఎన్. పద్మావతమ్మ యం. ఎల్. హెచ్. పి లు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



## సర్పంచ్ ఆదేశాలతో కొత్త ఫిల్టర్లు ఏర్పాటు

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది పాపాగ్ని నదిలో కొత్త ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. మంగళవారం పాపాగ్ని నదిలోని కొత్త నీటి ఫిల్టర్లను సర్పంచ్ పరిశీలించారు. వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజులుగా పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తక్కువ కావడం, దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. సమస్య పరిష్కారానికి సర్పంచ్, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నిధుల ద్వారా పాపాగ్ని నదిలో ఐదు నూతన ఫిల్టర్లు, పైపులను వేసి వాటర్ ట్యాంక్ లకు అనుసంధానం చేశారు. ఇకపై ఎలాంటి నీటి సమస్య ఉండదని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు కసిరెడ్డి ఆది, వార్డు సభ్యుడు సునీల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించాలి

## మున్సిపల్ కమిషనర్ రాముడు




**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల లోని లయోలా డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోజీ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప పర్యావరణం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల పట్టణం మున్సిపల్ కమీషనర్ రాముడు హాజరై పర్యావరణం పట్ల అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం రాబోయే రోజుల్లో వచ్చే సమస్యల గురించి వివరించారు. ఇప్పటికే పట్టణం లో సగటు శాతం ప్లాస్టిక్ వాడకం తగ్గిందని మరి కొన్ని రోజుల్లో పూర్తి స్థాయిలో నిషేధించాలి అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల మనం పర్యావరణాన్ని ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నమో , వాటి వల్ల వచ్చే రోగాల , నష్టాల గురించి వివరించారు. వాటి స్థానం లో జూట్, పేపర్ వంటి పదార్థాలను వాడాలని వివరించారు. కళాశాల ఎన్. ఎస్. ఎస్ – కో ఆర్డినేటర్ కళ్యాణి రెడ్డి, దేవిరెడ్డి హిమజ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇఓకు చెక్ పవర్ ఇవ్వక పోవడం దారుణం

## చెక్ పవర్ ఇచ్చి ప్రజలను ఆదుకోవాలి టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక పంచాయతీ ఇఓకు చెక్ పవర్ ఇవ్వక పోవడం దారుణమని టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ అన్నారు. మంగళవారం టిడిపి నేతలు బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు 60 వేల జనాభా కలిగిన వేంపల్లె గ్రామ పంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ ఇఓకు చెక్ లేకపోవడం శోచనీయం అన్నారు. దీంతో పనులు చేయాలన్నా చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. గత పది రోజుల నుంచి రాజీవ్ నగర్ కాలనీ, పులివెందుల రోడ్డు, గండిరోడ్డు, ఇమామ్ నగర్, శ్రీరామనగర్ ప్రాంతాల్లో తాగునీరు సరఫరా కావడం లేదన్నారు. ఫిల్టర్లలో నీటిమట్టం తగ్గిన కారణంగా సమస్య తలెత్తిందన్నారు. తమ సొంత నిధులతో ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఇఓకు చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషారెడ్డి, తక్కెల షరీఫ్, నారాయణ రెడ్డి, మాబుషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం




**కడప సిటీ మేజర్‌న్యూస్** ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ బెటాలియన్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ హెడ్మాస్టర్ సమీర్ బాష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ గారు మాట్లాడుతూ ఈనాటి విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు ,వృత్తి నైపుణ్యాలను కూడా పొందాలని , ఆటోమోటివ్ రిటైల్ వంటి ఒకేషనల్ కోర్స్ ద్వారా విద్యార్థులు చిన్న వయసులోనే ప్రాక్టికల్ నాలెడ్జ్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సంపాదిస్తారు. రాబోవు రోజుల్లో ,(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ), రోబోటిక్, డిజిటల్ టెక్నాలజీ కారణంగా వ్యాపారాలు, ఉద్యోగాలు మారిపోతున్నాయి కాబట్టి ప్రతి విద్యార్థి ఒక నైపుణ్యాన్ని నేర్చుకుని జీవనోపాధిని పటిష్టం చేసుకోవాలి అని అన్నారు. ఉపాధ్యాయులు యూనస్, రవి శంకర్, పోతులూరయ్య మాట్లాడుతూ చైనాలో తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి నైపుణ్యాలతో పెంచు తారని, పది సంవత్సరాల వయసు వచ్చే టప్పటికి పిల్లలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా వాళ్లను తీర్చిదిద్దు తారని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆటో మోటివ్ మరియు రిటైల్ విద్యార్థులు తమ ప్రాజెక్టు మరియు ప్రాక్టికల్ ప్రదర్శనలు చేసి నైపుణ్యాలను చాటి చూపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్స్ షేక్ మౌలాలి, హేమంత్, మరియు ఇతర ఉపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి, యూనస్, రవి శంకర్, సిరాజుల్లా, పోతులూరయ్య, నరసింహులు, రమణయ్య రాజమ్మ ,పరమేశ్వరి, సుమతి, సుజాత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వై .వీ, యూ లో బ్యాచిలర్ డిగ్రీ కోర్సులు

## వై వి యు రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ప్రిన్సిపల్ ఆచార్య టి. శ్రీనివాస్ వెల్లడి




**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్,.** యోగి వేమన విశ్వవిద్యాలయంలో 2025- 26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ ప్రిన్సిపల్ ఆచార్య టి. శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంగళవారం వై. వి. యు లోని ప్రిన్సిపల్ ఛాంబర్ లో పలువురు డీన్లతో కలసి సమావేశమై అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం( ఎన్ ఈ పి)- 2020ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడంలో భాగంగా బీఎస్సీ (హానర్స్) ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్స్ కోర్సులు, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్, ఎర్త్ సైన్స్ కోర్సులలో త్వరలో ప్రవేశాలు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ కోర్సులు చదవడం ద్వారా భవిష్యత్తు- ఆధారిత విద్యా లభించడంతోపాటు ఎంచుకున్న రంగంలో లోతైన నైపుణ్యాన్ని గడిస్తారన్నారు. తద్వారా గ్రాడ్యుయేట్‌లను జాబ్ మార్కెట్ కు సరిపడా జ్ఞానము స్కిల్ పొంది సమాజ భవిష్యత్తు అవసరాలు తీర్చగల యొక్క పౌరులుగా తయారవుతారన్నారు. బీఎస్సీ( ఆనర్స్) ఫిజిక్స్ సబ్జెక్టుతోపాటు కంప్యూటర్ సైన్స్, నానో-సైన్స్, కంప్యూటేషనల్ ఫిజిక్స్, డేటా సైన్స్ , ఫిజిక్స్ , టెక్నాలజీ విద్యార్థి ఎంపిక చేసుకొని చదివే అవకాశం ఉందన్నారు. బీఎస్సీ (ఆనర్స్) రసాయన శాస్త్రం మేజర్ సబ్జెక్టుగా తీసుకోవడంతోపాటు అప్లికేషన్ కెమికల్ సైన్స్, కంప్యూటేషనల్ కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్ చదువచ్చున్నారు. బీకాం (ఆనర్స్) కంప్యూటర్ సైన్స్‌ను ప్రధాన అంశంగా కలిగి ఉందన్నారు. బిజినెస్ కామర్స్ కంప్యూటర్ సైన్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీ ఇన్ఫర్మేషన్ సిస్టం మేనేజ్మెంట్ వంటి అంశాలలో బలమైన పునాది వేసే అవకాశం విద్యార్థికి లభిస్తుందన్నారు. నాలుగేళ్ల హానర్స్ కోర్స్ ఉత్తమ మార్కులతో పూర్తి చేస్తే నేరుగా రీసెర్చ్ లో ప్రవేశించే అవకాశాలు ఉందన్నారు. వైవీయూ 21వ శతాబ్దంలో ప్రపంచ అవసరాలకు తగ్గట్టు నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. వినూత్నమైన కోర్సులు, అత్యాధునిక ల్యాబ్ లు, నిష్ణాతులైన , ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన పరిశోధకులు, అంకితభావం కలిగిన అధ్యాపక బృందం వై. వీ. యూ లో ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నామన్నారు. నిపుణులైన పరిశోధకులు ఆహ్వానించి నిరంతరము సెమినార్లు, వర్క్ షాప్ లు, సింపోజిఎంలు నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్థుల జ్ఞానం పెరుగుతుందన్నారు. విశాలమైన ఆట స్థలంతో పాటు, అధునాతన జిమ్ సౌకర్యం, ఆహ్లాద కరమైన వాతావరణం , విద్యార్థుల నిరంతరం చదువుకునేందుకు వేలాది పుస్తకాలు, జర్నల్స్ కలిగిన అధునాతన డిజిటల్ గ్రంథాలయం క్యాంపస్ లో ఉందన్నారు. బాల బాలికలకు వేర్వేరు వసతి గృహాలు నాణ్యమైన ఆహార పదార్థాలు , నిత్య పర్యవేక్షణ ఉంటుందన్నారు. విద్యార్థి వై. వీ. యూ లో ప్రవేశం పొందడం ద్వారా ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను పొందుతారన్నారు. ఆధునిక హాస్టళ్లలో సౌకర్యవంతమైన, సురక్షితమైన అభ్యాస వాతావరణాన్ని లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో పూర్వ ప్రదానాచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, డీన్ ఫర్ అకడమిక్ అఫైర్స్ చంద్ర ఓబుల రెడ్డి, డీ.వో.యే డైరక్టర్ డా. టి లక్ష్మీ ప్రసాద్, ప్లేస్మెంట్ సెల్ డైరక్టర్ ఆచార్య విజయ భారతి పాల్గొన్నారు..

# మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

## కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## వైసీపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి






**చెన్నూరు మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేయడంలో దిట్ట అని నిరూపించుకున్నారని వైసీపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి నరేన్ రామాంజుల రెడ్డి అన్నారు.మంగళవారం చెన్నూరు మండ లంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు విస్తృత స్థాయి సమావేశం స్థానిక గోసుల ఫంక్షన్ హాల్లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేన్ రెడ్డి మండల నాయకులతో కలిసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ పత్రాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తు డన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, మ్యాని ఫెస్టోలో పేర్కొన్న పథకాలు అమలు చేయ కుండా మోసం చేశారన్నారు. ఏడాదిన్నర కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం వలన ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయించే బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా నేడు ప్రజలు వద్దకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిం చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా అన్ని పథకాలు అమలు చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ లు త్రికరణ శుద్ధితో ప్రజలిచ్చిన నమ్మకాన్ని అమలు చేస్తామని ప్రమాణ పత్రాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. అందుకే బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.చంద్రబాబు, కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ఈ నెల 20 నుంచి ఆగస్ట్ 4 వరకు మండలంలోని గ్రామాల్లో సమా వేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తల్లికి వందనం పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన చంద్ర బాబు ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేశారని ప్రశ్నించారు .మేనిఫెస్టో తీసుకొని ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వమా కాదా అని అడిగే ధైర్యం కూటమి నాయ కులకు ఉందా అని సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పై వైసీపీ వత్తిడితోనే కాస్తో కూస్తో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. పొగాకు, మిర్చి, మామిడి రైతులకు న్యాాయం జరుగుతోదంటే వైఎస్ఆర్సిపి పోరాటాల వల్లేనన్నారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు పరిచే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంద న్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం చేసున్న సూపర్ సిక్స్ మొసాలను ప్రజలకు తెలియజేసి రానున్న కాలంలో పార్టీ అధికారంలోకి తీసుకొచే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని అండగా తోడుం టానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి,ఎంపీపి సురేష్ యాదవ్, యువనాయకులు దిలీప్ రెడ్డి,నిత్య పూజయ్య, మహిళా నాయకురాలు భాగ్యమ్మ, మండల ఉపాధ్యక్షులు అర్ఎస్అర్ చిన్నా,ఎంపిటిసిలు నాగిరెడ్డి, నిరంజన్ రెడ్డి,సర్పంచ్ లు తుంగ చంద్ర యాదవ్,సొంట్లం నారాయణ రెడ్డి, నాయకులు అల్లీ శ్రీరామమూర్తి, ఆదిమూలం శివయ్య, పెద్ద పుల్లయ్య దేవగుడి భాస్కర్ రెడ్డి, టి.ఎన్ చంద్రా రెడ్డి, శ్రీనివాసరాజు, రవీంద్రా రెడ్డి, కార్తీక్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి, మైనారిటీ నాయకులు అన్వర్ బాషా, హ్రస్రత్, వారిష్, జుమన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ ఉద్యోగులకు ఘనంగా సన్మానించిన సర్పంచ్ రఘునాథరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** పోరుమామిళ్ల మండలంలోని పులి గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయ ఉద్యోగులు ఐదుగురు బదిలీ అయ్యారు. వారిని పులివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి పూలమాలలు శాలువా మెమొంటో లతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం అన్నారు. అలాగే బదిలీ అయిన ప్రాంతంలో మీరు విధులను చక్కగా నిర్వర్తించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రమణ (ఇంజనీరింగ్ అసిస్టెంట్), సునీల్ (హార్టికల్చర్), శ్యామల (మహిళా పోలీస్), నాగమణి (సర్వేయర్), లక్ష్మీ నరసమ్మ (ఏఎన్ఎం) లు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



## ఆపదలో అండగా నిలుస్తోంది టిడిపి సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** సిఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 6 లక్షల చెక్కును టిడిపి సీనియర్ నేత, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, లబ్ధిదారు కుటుంబ సభ్యునికి అందజేశారు. సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, ఆపదలో అండగా నిలుస్తోందని రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆపద సమయాల్లో సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వేంపల్లె మండలం అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన వై.నాగిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ.. వైద్య చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు సహాయ నిధి చెక్కు పంపిణీ చేశారు.

# అందరి భాగస్వామ్యంతో దోమలను నివారిద్దాం సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవిస్తాం...!

## సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్ న్యూస్...** అందరి భాగస్వామ్యం తో దోమలను నివారిద్దాం సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవిస్తాంమని సబ్ యూనిట్ అధికారి నరసింహా రెడ్డి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము గోప వరం ,మరియూ గాంధీ నగర్, మడకల వారిపల్లి సచివాలయం పరిధిలోని డాక్టర్, బిఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాల మరియూ కాలేజీ ఆవరణ మునందు, టి. నరసింహా రెడ్డి, సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో ఈ నెలలో నిర్వహించ బోతున్న డెంగ్యూ మసోత్స వము గురించి, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలు గురించి, మంగళ వారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ దోమ కాటు వల్ల మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, పచ్చ జ్వరం, మొదలగు జ్వరాలు రాకుండా, ఉండాలంటే, మన అందరి భాగస్వామ్యం తో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించ గలమని తెలియచేసారు, విద్యార్థులు చే జాతీయ కీటక జానీత వ్యాధులపై ర్యాలీ నిర్వహించారు.ప్రతి శు క్రవారం, ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంభం పాటిస్తే, దోమలను, అదుపు చేయవచ్చు అని తెలిపారు. , ప్రతి ఒక్కరు దోమకాటుకు గురి కాకుండా ఆరోగ్య వంతులుగా జీవించాలంటే దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటిం చాలని, ఎటువంటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపవరం వచ్చి గానీ లేక %జఎజ%, బద్వేల్ లో గానీ రక్త పరీక్షలు చేయించుకోవాలని, అన్ని రకాల మందులు ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు మేముఉచితముగా ఇస్తామని తెలిపారు. అలా జ్వరం ఏదైనా సూచనలు కనబడితే ఆర్ఎంపి డాక్టర్స్ వద్ద చికిత్స చేయించు కోకూడదని ప్రభుత్వ ఆసుప త్రులలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలిగించాయని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ,ఈ కార్యక్రమం లో వైద్యాధికారి, కళాశాల ప్రిన్సిపాల్ భానుమతి,, , ఏఎన్ఎంఎస్ సరస్వతి, హెల్త్ అసిస్టెంట్, కె. వెంకట సుబ్బయ్య, ఆశా కార్యకర్తలు, కళాశాల ఉపాధ్యాయ నీయులు విద్యార్థినులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా విజయతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి తెలియజేశారు. మంగళవారం పాఠశాల ఆవరణంలో ప్రపంచ యూత్ స్కిల్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్, రోల్ ప్లే క్రీడలను నిర్వహించారు ఇందులో విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృత్తివిద్య ఉపాధ్యాయులు తుపాకుల చంద్ర ఓబుళరెడ్డి తోపాటు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### చిన్నపిల్లల చేతికి వాహనాలు ఇవ్వడం, లైసెన్స్ లేకుండా

## వాహనాలు నడపడం ప్రమాదం

### - డీఎస్పీ పూతి భావన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** చిన్నపిల్లల చేతికి వాహనాలు ఇవ్వడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని డీఎస్పీ పూతి భావన తెలిపారు. సోమవారం రాత్రి కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో సైలెన్సర్ లేని ద్విచక్ర వాహనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని, ఎటువంటి రికార్డులు లేని ద్విచక్ర వాహనాల గురించి అన్నీ పోలీస్ స్టేషన్ ల పరిధి లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని డీఎస్పీ పూతి భావన తెలిపారు. మొత్తం 45 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వాటిలో మైనర్ డ్రైవింగ్, సైలెన్సర్ లేని వాహనాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలకు ఫైన్ విధించి, రికార్డులు లేని వాహనాలను తదుపరి చర్య నిమిత్తం ప్రొద్దుటూరు ఆర్టీఓకి పంపడమైనదని వివరించారు.వాహనాలు నడిపిన బాలుర తల్లి దండ్రులు మరియు సైలెన్సర్ తీసేసి వాహనాలు నడిపిన వారికి ప్రొద్దుటూరు డీఎస్పీ ప్రొద్దుటూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. చిన్నపిల్లల చేతికి వాహనాలు ఇవ్వడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం అత్యంత ప్రమాద కరమని, ఎట్టి పరిస్థితిలో మైనర్ పిల్లల చేతికి ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తల్లి దండ్రులకు సూచించారు.

## గోపవరం లో సుపరిపాలనలో తొలి అడుగు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మంగళవారం గోపవరం పంచాయతీ నాలుగో వార్డు ద్వారకా నగర్ యందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొని మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొనిన స్థానిక టిడిపి నాయకులు డిగంగా సుధాకర్ యాదవ్, ఉండేలా చిన్న ఓబుల్ రెడ్డి, సాంబయ్య, రవి, ద్వారకనాథ్ రెడ్డి, ఆదిరెడ్డి, కొండయ్య, వెంకట రాముడు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడూరు కాల్వ పై సైడ్ వాల్ ఏర్పాటు చేయాలి ఎంపీజే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మడూరు కాల్వ పై సైడ్ వాల్ ఏర్పాటు చేయాలని మూమెంట్ పర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్, ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, సభ్యులు కోరారు. మంగళవారం వారు ఈ విషయమై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవిచంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని సైదా గారి వీధి మరియు సుధా థియేటర్ ప్రక్కలో మడూరు కాలువ పై సైడ్ వాళ్ళు లేని నందున తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున వెంటనే అధికారులు స్పందించాలని సైడ్ వాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన సానికులంగా స్పందిస్తూ మడూరు కాల్వ పై సైడ్ వాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి. పట్టణ ట్రెజరర్ ఇస్మాయిల్. సభ్యులు. ముక్తియార్. అల్లా బకాష్. ఫరన్ తదితరులు పాల్గొన్నారు

# భవననిర్మాణ యజమానులకీ బద్వేల్ పురపాలక సంఘం వారి ముఖ్య సూచన..!

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..

**బద్వేల్ మేజర్‌న్యూస్..** భవననిర్మాణ యజమానులకీ బద్వేల్ పురపాలక సంఘం వారి ముఖ్య సూచన నూతన భవనాలు నిర్మాణాలు లేక పాత భవనాలలో మర మ్మతులు చేపట్టిన్నప్పుడు వచ్చుమట్టిని ఎక్కడబడితే అక్కడ విడవరాదని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సీమాంక్ హాస్పిటల్ సమీపంలో గల కుంటలో వేస్టేజ్ అంతా వేయాలని ఇది వరకే చాలా సార్లు భవనాలు నిర్మించే యజమానులకుచెప్పడం జరిగింది అన్నారు. కానీ యజమానులు మున్సిపాలిటీ అధికారులుచెప్పిన మాటలు పెడచవరపెట్టి స్టానుసారముగా బైపాస్ రోజు నందు నాగుల చెరువు కట్ట సమీపం నందు అదేవిధంగా ప్రధాన రహదారుల వెంబడి ఎక్కడ బడితే అక్కడ ట్రాక్టర్ యజమానులు వేస్ట్ మట్టినితో లుతున్నారని ఆయనతెలిపారు. భవన యజమానులు వేస్ట్ ను సీమాంక్ హాస్పటల్ పక్కన గల నీటికుంటలో మాత్రమే వేయవలెను". సి&డి వేస్ట్ ఇక్కడ గాకుండా



పురపాలక పరిధిలో వేరే ఎక్కడ వేయడానికి వీలు లేదుఅని ఆయన హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సి&డి వేస్ట్ పరిశీలన కొరకు పురపాలక సంఘంలో 23 మంది ప్లానింగ్ సెక్రటరీ లతో నిఘా ఉంచామని. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లైతే ట్రిప్పు కు 2000/- జరిమానా విధించడం జరుగుతుంది ఆయన హెచ్చరించారు.

# కార్యకర్తలకు పెద్దపీట వేస్తాం

### కూటమి హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### యేడాదికే టిడిపిపై వ్యతిరేకత

### మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసిన రాబోవు రోజులలోకార్యకర్తలకు పెద్దపీట వేస్తామని మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘు రామిరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరు లొ కానాల మినీ కళ్యాణ మండ పంలో జరిగిన బాబు మారిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న రఘురామి రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తు న్నారని ఆరోపించారు. కనీ విని ఎరుగని రీతిలో ఏడాదికే తెలుగుదేశం పార్టీ మీద వ్యతిరేకత వచ్చింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరం దాటిన ప్రజలు చేసేది ఏమీ లేదన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చంద్రబాబు రైతుల సమస్యలు కనబడడం లేదన్నారు. ఎప్పుడు అధికారం ఉన్న రైతులను విస్మరించడం చంద్రబాబు నైజం అన్నారు. రాష్ట్రంలో 40 శాతం ఓట్లు సాధించి 11 స్థానాలుగెలిచాం. మనం ఎలా 'ఓడిపోయామని కారణాలు అవసరం లేదని అన్నారు. ఈవీఎంల, కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలతో, మూడు పార్టీలు కలసి పోటీ చేయడం వలన ఓడిపోయ మన్నారు. ఓడిపో వాటానికి కారణాలు అవసరం లేదన్నారు. 40 శాతం వున్న ఓట్లను 60 శాతంకు పెంచుకోవాలని అన్నారు.



తల్లికి వందనం పథకంలో విద్యార్థులకు రూ.13.200 కోట్లు నిధులు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రూ 3,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసి విద్యార్థులకు మోసం చేశారని ఆరోపించారు. ఉచిత బస్సు వలన మహిళలకు ఎలాంటి ఉపయోగం ఉండ బోదని అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే ప్రోగ్రామ్ నియోజకవర్గం లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు రాబోవు రోజుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు వైసీపీ కార్యకర్తలుపై చేస్తున్న దాడులకు ప్రతి దాడులు తప్పవన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.రాబోవు కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం తధ్యము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపేల్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మెర్వ కృష్ణయ్య యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోపిరెడ్డి బాబు, మాజీ ఉప మండల అధ్యక్షులు సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, కానాల ఓబుల కొండారెడ్డి, యం. రాజశేఖర్ రెడీ, జెర్రీ హరి కృష్ణ యాదవ్, చిరాకి మహబూబ్ బాషా, వి వి స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు, హాజరయ్యారు.


# గ్రామస్థాయి వరకు.. జన్ సురక్ష

**జులై నుండి సెప్టెంబర్ 30 వరకు స్పెషల్ క్యాంపెయిన్**

**జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అవగాహన కార్యక్రమాలు**

**జన్ దన్ బ్యాంక్ ఖాతాల ఈ- కేవైసీ వేగంగా జరగాలి - ఇన్చార్జి కలెక్టర్, జెసి అదితి సింగ్**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జన సురక్ష పథకాలను గ్రామ స్థాయి వరకు తీసుకొని వెళ్లి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఈ అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని బోర్డు రూమ్ కాన్ఫరెన్స్ హాలు నందు జన్ సురక్ష పథకాలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఈ నెల నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కు సంబంధించి సంబంధిత అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ జెసి చాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ సురక్ష పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఇందుకు తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని ఎల్ డి ఎం ను ఆదేశించారు. ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఖాతాలు లేని కుటుంబాలను గుర్తించి, వారిచే బ్యాంకు ఖాతాలను తెరిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ను జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించడంలో సంబంధిత శాఖలైన డిఆర్డిఏ, మెప్మా మరియు డ్వామా శాఖలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఈ సమావేశాల నిర్వహణకు సంబంధించిన విషయాన్ని ముందుగా ప్రజలకు తెలియజేయాలన్నారు. బ్యాంకులకు సంబంధించిన సమస్యలు ఉన్నవారితో పాటు బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు ఆసక్తి ఉన్నవారు అందరూ హాజరవుతారని తెలిపారు. జన్ ధన్ బ్యాంకు ఖాతాల ఈ కేవైసీ చేయనివారిని గుర్తించి ఈ కేవైసీ అప్డేషన్ ప్రక్రియను వేగంగా చేయాలన్నారు. జన్ సురక్షా పథకాల గురించే కాకుండా ఆర్థిక అక్షరాస్యత పై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రస్తుత పరిస్థితులలో డిజిటల్, సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించడం



కూడా ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో డిఆర్డిఏ, అర్బన్ పరిధిలో మెప్మా శాఖల ద్వారా ఎస్ హెచ్ జి మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు.డ్వామా ద్వారా ఉపాధి కూలీలకు బ్యాంకు ఖాతాలు తెరవడం చేయాలన్నారు.అలాగే ఈ అవగాహన సదస్సులో అటల్ పెన్షన్ యోజన ఖాతాలు తెరవడం పై కూడా దృష్టి సారించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో బ్యాంకులు ప్రతి బుధవారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో భాగంగా జులై 23, 30, ఆగస్టు 6 తేదీలలో ప్రతి గ్రామస్థాయిలో సమావేశాల నిర్వహణ చేపట్టాలన్నారు. రెండవ విడత మూడవ విడతలో చేసే కార్యక్రమాలలో మొదటి విడతలో గ్రామపంచాయతీలలో లోటుపాట్లను సరిదిద్దుకొని పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలో కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజరు జనార్ధన్, నాబార్డ్ ఏజిఎం విజయ విహారి,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, జెడ్పి డిప్యూటీ సీఈఓ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొనగా, వర్చువల్ విధానంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలకు అవకాశం కల్పించాలని


**విద్యార్థి సంఘాల వినతి**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులకు 1,2,3,4 సెమిస్టర్ పరీక్షలలో కనీసం సెమిస్టర్ నుండి ఒక సబ్జెక్టుకు అవకాశం కల్పించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ లు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యోగ వేమన యూనివర్సిటీ రిజిస్టర్ పద్మ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులకు గతంలో 1,2,3,4,5 సెమిస్ట్రీ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అవకాశం కల్పించేవారని ప్రస్తుతం యూనివర్సిటీ అధికారులు అటువంటి అవకాశం కల్పించకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్నారని, సెమిస్టరీ పరీక్షలకు అవకాశం కల్పిస్తే ఉన్నత విద్య కు పోయే అవకాశం ఉందని వారు తెలిపారు. 1,2,3,4 సెమిస్టర్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు కనీసం ఒక్కొక్క సేమ్ నుండి ఒక్కొక్క సబ్జెక్టుకు అవకాశం కల్పించాలని, ఈ పరీక్షలను కేవలం రెండు రోజుల్లో ముగించవచ్చని అటువంటి దిశగా యూనివర్సిటీ అధికారులు ఆలోచన చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఇచ్చిన వినతిపైన రిజిస్టర్ పద్మ మాట్లాడుతూ కచ్చితంగా విద్యార్థులకు ఇన్సెంటివ్ పరీక్షలు నిర్వహిస్తామని తొందరలో తేదీ కూడా ప్రకటిస్తామని యూనివర్సిటీ అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమం పి డి యస్ యూ జిల్లా నాయకుడు మహేష్ పాల్గొన్నారు.

## ఐటిసి పొగాకు కంపెనీపైనే ఆసక్తి మక్కువ ఉందంటున్న రైతన్నలు

**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని పొగాకు సాగు చేసే రైతులు మంచి కంపెనీలను గుర్తించి ఆ కంపెనీ పై నమ్మకం ఉంటే ఆసక్తి కలిగిన కొంతమంది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి కంపెనీ ద్వారా రైతు అభివృద్ధికి కృషి చేసే కంపెనీలు గుర్తించి వారి ద్వారా పొగాకు నాటడం జరుగుతుంది. మండలంలో గత సంవత్సరం కూడా ఐటీసీ కంపెనీ పొగాకు నాటడానికి రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సహకరిస్తూ పంట వేసినప్పటినుండి పూర్తి వరకు జాగ్రత్తలు తీసుకునేందుకు ఐటిసి కంపెనీ యాజమాన్యం రైతుల సదా భిప్రాయంతో ప్రతి రైతును చైతన్యపరిచి లాభనష్టాల గురించి తెలియజేసి కంపెనీ విధానాన్ని గతంలో చేపట్టిన పొగాకు రైతులు ఆర్థికంగా నిలిచిన రైతులను విచారించుకొని మా కంపెనీ ద్వారా అధిక లాభాలు పొందాలని రైతులకు తెలియజేయడంతో పొగాకు దిగుబడిలో ఐటిసి కంపెనీ మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామంలో గతంలో ఐటిసి కంపెనీ ద్వారా లాభాలు పొందినందున రైతులు ఎంతో లాభాలు పొందిన వారుగా ఉన్నామ ని, ఐ. టి. సి. పొగాకు కంపెనీ పై ఎగువ తంబళ్లపల్లె రైతులు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది పలువురు రైతులు ఐటిసి కంపెనీ పట్ల సదాభిప్రాయాన్ని తెలియజేయడంతో వాన కారుకు మాత్రమే రైతులలో పొగాకు సాగుపై ఆసక్తి కలిగి ఉన్నారని స్థానిక ప్రజలు రైతులు ఐటీసీ కంపెనీ యాజమాన్యం పట్ల సదాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రైతు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ పొగాకు యాజమాన్యం ఏడకారు నాటవద్దని రైతులకు తెలియజేశారు




కానీ మేము అందరం రైతుల0 కలిసి గతంలో లాభాల బాటలో ఐటిసి కంపెనీ పొగాకు వచ్చింది కాబట్టి మరలా నాటడం జరిగింది కాదంటే కొన్ని మీడియా వాళ్ళు ఐటీసీ కంపెనీ మీద లేనిపోని వి చేయడం జరిగింది. క్షమించాలని వారు అన్నారు కావున మా రైతన్నలు కలిసి మొత్తం ఐటీసీ కంపెనీ మీదనే ఆధారపడినాము అని రైతులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి సింగరయ్య సింగర్ రెడ్డి అంబటి అంకిరెడ్డి పెద్ద మాబు శ్రీనివాసులు రెడ్డి ఎగువ తంబళ్లపల్లె రైతులు పాల్గొన్నారు

## కామసముద్రంలో జన సురక్ష కార్యక్రమం

**ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్‌ను కలిగి ఉండాలి**

**ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ దుష్యంత్ కుమార్**




**అట్లూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన సురక్ష పథకం వల్ల పలు ప్రయోజనాలను పొందవచ్చునని అట్లూరు ఎపీజీబీ బ్యాంక్ మేనేజర్ దుష్యంత్ కుమార్ అన్నారు మంగళవారం అట్లూరు మండలంలోని కామసముద్రం గ్రామ పంచాయతీలో జన సురక్ష పథకం పై ప్రజలకు అవగాహన కల్పించారు సైబర్ నేరాలపై అవగాహనను పెంచుకోవాలన్నారు మొబైల్ ఫోన్లలో వచ్చే లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు గ్రామం లోని ప్రతి ఒక్కరూ కూడా ఇన్సూరెన్సు ను కలిగి ఉండాలన్నారు ఇన్సూరెన్స్ ఉంటే ప్రమాదం జరిగినప్పుడు కుటుంబాన్ని అండగా ఉండి కాపాడుతుందన్నారు అనంతరం నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా డిజిటల్ లావాదేవీలు ఆన్లైన్ మోసాలపై అవగాహనను కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో అట్లూరు ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ దుష్యంత్ కుమార్ ,ఫీల్డ్ ఆఫీసర్ రాయుడు, సంతోష్ ,సిఎఫ్ఎల్ కౌన్సిల్ లు సిద్ధారెడ్డి, నాగలక్ష్మి, బిసీ హరికృష్ణ ,విఓఏ సుజాత ,ఫీల్డ్ అసిస్టెంట్ గోపాలయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తాహసిల్దారు లేక ప్రజల సమస్యలు తీరక

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండల రెవెన్యూ కార్యాలయం కు రెగ్యులర్ తాహసిల్దారు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మైదుకూరు తహసిల్దార్ ను ఇన్చార్జిగా ఏర్పాటు చేయడం జరిగింది. క్యాస్ట్, ఇన్కమ్, ఓబిసి తదితర సర్టిఫికెట్ల కోసం అత్యవసరమైతే మైదుకూరు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రజలకు తాహసిల్దార్ సేవలు సరైన సమయానికి అందగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండలంలోని దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది వీఆర్వోలు సర్వేలు సరిగా కార్యానికి రావడం లేదు. వీఆర్వోలు కూడా అన్ని పంచాయతీలకు లేక ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని పంచాయతీలకు విఆర్వోలను నియమించాలని వారు కోరారు. కనీసం డిప్యూటీ తాహసిల్దారు కు ఇన్చార్జిగా ఇవ్వడం వల్ల ప్రజలకు



ఉపయోగకరంగా ఉంటుందని ప్రజల అంటున్నారు .